క్లుప్తంగా

ఎమ్మెల్సీ పాలవలసకు సత్కారం



పాలవలస విక్రాంత్‌కు సత్కరిస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

నరసన్నపేట: శాసన మండలిలో విప్‌గా ఎంపికై నరసన్నపేటకు శనివారం వచ్చిన పాలవలస విక్రాంత్‌కు స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్, ఎంపీపీ ఆరంగి మురళి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు చింతు రామారావు సత్కరించారు. విప్‌గా తనను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంపిక చేయడం పట్ల పాలవలస ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కృష్ణదాస్‌ను మర్యాద పూర్వకంగా కలిసేందుకు వచ్చారు. అనంతరం విక్రాంత్ మాట్లాడుతూ నాకు కృష్ణదాసే ఆదర్శమన్నారు. కార్యక్రమంలో పోలాకి జెడ్పీటీసీ ధర్మాన కృష్ణ చైతన్య, పొందరి సంక్షేమ సంఘం అధ్యక్షుడు రాజాపు అప్పన్న, నరసన్నపేట సర్పంచ్ బూరల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం.. ప్రాణదానం



రక్తదానం చేస్తున్న విద్యార్థులు

నరసన్నపేట: విద్యార్థులు స్వచ్ఛందంగా రక్తదానం చేయడానికి ఆసక్తి చూపడం మంచి పరిణామమని ప్రిజం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు అన్నారు. నరసన్నపేటలోని కళాశాల ఆవరణలో తర్ర రామదాస్ చారిటబుల్ ట్రస్టు నిర్వహిస్తున్న మోక్షా బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో శనివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. కళాశాలకు చెందిన 30 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ రక్తదానం చేయడం ద్వారా ఎంతో మంది ప్రాణాలను కాపాడవచ్చన్నారు. రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్స్ అందజేశారు. బ్లడ్ బ్యాంకు ప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



బహుమతులు పంపిణీ చేస్తున్న హెచ్‌ఎం వెంకటరమణ

సరుబుజ్జిలి: మండల కేంద్రంలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ ఆధ్వర్యంలో సరుబుజ్జిలి జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు శనివారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోటీల్లో విజేతలైన దినేష్, దీపిక, దివ్య, గౌతమ్‌లకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. బ్రాంచ్ మేనేజర్ బి.వెంకటరావు, హెచ్‌ఎం బొత్స వెంకటరమణ, ఫీల్డ్‌ఆఫీసర్ సత్యనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వేతనదారులందరికీ ఉపాధి



శ్రీముఖలింగంలో నేరడి బందను పరిశీలిస్తున్న పీడీ చిట్టిరాజు

జలుమూరు: వేతనదారులందరికీ ఉపాధి పనులు కల్పిస్తామని డ్వామా పీడీ జీవీ చిట్టిరాజు అన్నారు. కొమనాపల్లిలో శనివారం నిర్వహించిన ఉపాధి గ్రామ సభలో మాట్లాడారు. అన్ని వర్గాల ప్రజల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలన్నారు. గ్రామ సభలో రైతులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్లాంటేషన్‌లో భాగంగా పండ్ల తోటలు, ప్రభుత్వ స్థలాల్లో మొక్కలు పెంపకం తదితర పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని సిబ్బందికి ఆదేశించారు. ప్రతీ మండలంలో 15,000 వేల మందికి తక్కువ కాకుండా వేతనదారులు పనికి వచ్చేలా సిబ్బంది క్షేత్రస్థాయిలో పనులు చేపట్టాలన్నారు. అనంతరం శ్రీముఖలింగంలో పులిబంద, నేరడిబంద చెరువులు పరిశీలించి, పనులు నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఏపీఓ పట్ట సోమేశ్వరరావు, సిబ్బంది ఉన్నారు.

పరామర్శ..



తహసీల్దార్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎచ్చెర్ల ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

ఆమదాలవలస: రణస్థలం తహసీల్దార్ సనపల కిరణ్‌కుమార్ తమ్ముడు, పాత్రికేయుడు చక్రధర్ శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆమదాలవలస లక్ష్మీనగర్‌లో నివాసముంటున్న తహసీల్దార్ కుటుంబ సభ్యులను ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ శనివారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. జెడ్పీటీసీ టొంపల సీతారాం, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మహంతి పెద్దరామునాయుడు, జేసీఎస్ ఇన్‌చార్జి చిల్లి వెంకటరెడ్డి, పార్టీ నాయకులు కిల్లారి రమణ, కార్యకర్తలు ఉన్నారు.

ఊరూరా.. వైద్య శిబిరాలు



జలుమూరు: అచ్యుతాపురంలో పేర్లు రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్న గ్రామస్తులు

ఆరోగ్య ఆంధ్రప్రదేశే ధ్యేయంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేరిట రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న వైద్య శిబిరాలకు విశేష స్పందన లభిస్తోంది. నరసన్నపేట, పాతపట్నం, నరసన్నపేట నియోజకర్గాల్లోని అన్ని ప్రాంతాల్లో శనివారం ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలకు వచ్చిన రోగులకు వైద్యులు ఆరోగ్య తనిఖీలు చేసి, అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. శస్త్రచికిత్స అవసరమైన వారిని ఆస్పత్రులకు రిఫర్ చేశారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యమిస్తున్నారని, ప్రజలకు ఆరోగ్య భరోసానిచ్చే ఈ కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రజాప్రతినిధులు, అధికారులు కోరారు. ఈ కార్యక్రమాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు. - సాక్షి నెట్‌వర్క్



మెళియాపుట్టి: ఇల్లాయిపురంలో జగనన్న ఆరోగ్య కిట్లు అందజేస్తున్న పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి



బూర్జ: ఓ.వి.పేటలో పౌష్టికాహారాన్ని ప్రదర్శిస్తున్న ఐసీడీఎస్ సిబ్బంది



హిరమండలం: సుభలయలో కంటి వైద్య పరీక్షలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



పాతపట్నం: వైద్య సేవలపై రోగులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



సరుబుజ్జిలి: పెద్దసవలాపురంలో మందులు పరిశీలిస్తున్న వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్



ఆమదాలవలస రూరల్: నెల్లిపర్తిలో పౌష్టికాహార కిట్లు పంపిణీ చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



బూర్జ: ఓ.వి.పేటలో రోగులకు తనిఖీలు నిర్వహిస్తున్న వైద్యులు



కొత్తూరు: దిమిలిలో వైద్య సేవలపై ఆరా తీస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



ఎల్.ఎన్.పేట: తురకపేటలో వైద్య సిబ్బందితో కలిసి కిట్లు పంపిణీ చేస్తున్న పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి



ఆమదాలవలస రూరల్: నెల్లిపర్తిలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

ప్రజాసంక్షేమమే సీఎం జగన్ లక్ష్యం

- స్పీకర్ తమ్మినేని సీతారాం
- గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విశేష స్పందన



సంక్షేమ పథకాలను వివరిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

ఆమదాలవలస రూరల్: ప్రజాసంక్షేమమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలోని గాజులకొల్లివలస నిర్వాసిత కాలనీలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ, ప్రభుత్వం ద్వారా అందిన లబ్ధిని తెలియజేసే కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగేన్నరేళ్ల పాలనలో జగనన్న గ్రామాలను ఎంతో అభివృద్ధి చేశారన్నారు. ఇంటి వద్దకే సచివాలయ పాలన తీసుకువచ్చి పథకాలను అందజేస్తున్న ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడానికే అధికారులతో కలిసి గడపగడపకు వస్తున్నామని వివరించారు. విద్య, వైద్యం, వ్యవసాయానికి ఈ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. ప్రజా సంక్షేమమే అజెండాగా పరిపాలన సాగిస్తున్న ప్రభుత్వానికి రానున్న రోజుల్లో ఆదరించాలని కోరారు. దొంగ మ్యానిఫెస్టోలతో మరలా ప్రజలను మభ్యపెట్టడానికి టీడీపీ నాయకులు వస్తారని, వారి మాయమాటలను నమ్మవద్దన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు గురుగుబెల్లి శ్రీనివాసరావు, పార్టీ నాయకులు మొండేటి కూర్మారావు, చినబాబు, చలపతిరావు, అచ్యుతరావు, కామిరెడ్డి రమణ, ఎంపీడీఓ వాసుదేవరావు, ఎలక్ట్రికల్ రూరల్ ఏఈ బి.రవికుమార్, పంచాయతీ కార్యదర్శి రాంబాబు, సచివాలయ సిబ్బంది, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

టీడీపీ హయాంలోనే సహకార సంఘాలు నిర్వీర్యం

- వైఎస్సార్‌సీపీ ప్రచార విభాగం జోనల్ ఇన్‌చార్జి చింతాడ రవికుమార్



మాట్లాడుతున్న చింతాడ రవికుమార్

ఆమదాలవలస: రాష్ట్రంలో సహకార సంఘాలను నిర్వీర్యం చేసింది మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబే అని వైఎస్సార్‌సీపీ ప్రచార విభాగం జోనల్ ఇన్‌చార్జి చింతాడ రవికుమార్ అన్నారు. ఆమదాలవలసలో జగనన్న ప్రజాసేవా కార్యాలయంలో శనివారం విలేకరులతో మాట్లాడారు. టీడీపీ జిల్లా అధ్యక్షుడు కూన రవికుమార్ ఈ మధ్య వరుసగా ఆమదాలవలస సుగర్ ఫ్యాక్టరీ, కో–ఆపరేటివ్ సొసైటీల గురించి పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారన్నారు. 1995–2004లో మధ్యన చంద్రబాబు ప్రభుత్వం కో–ఆపరేటివ్ సొసైటీస్ యాక్ట్–1964ను సవరించి మరీ సొసైటీలను విక్రయిందన్నారు. కోర్టు తీర్పుకు వ్యతిరేకంగా కూన రవికుమార్ బంధువు తమ్మినేని శ్యామలరావు సుగర్ ఫ్యాక్టరీ చైర్మన్‌గా ఉండి వాళ్ల సొంత లాభాల కోసం ఆమదాలవలస సుగర్ ఫ్యాక్టరీని బలవంతంగా విక్రయించారన్నారు. 2014లో చంద్రబాబు, కూన సుగర్ ఫ్యాక్టరీని తెరిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చారని, ఫ్యాక్టరీ ఆస్తులను 2016లో ఏపీఐఐసీ ద్వారా కాజేయాలని చూశారన్నారు. 2016లో కోర్టు తీర్పు రైతులకు అనుకూలంగా వచ్చినప్పటి నుంచి ప్రజల కోసం కొంతమంది వైఎస్సార్‌సీపీ నాయకులం పోరాడుతున్నామని గుర్తుచేశారు. సుగర్ ఫ్యాక్టరీ తెరిపించటానికి గల సాధ్యాసాధ్యాలను నివేదిక ద్వారా ఇవ్వాలని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కమిటీలను కూడా వేశారన్నారు. పార్టీ నాయకులు ముద్దాడ ఈశ్వరరావు, సువ్వారి మనోహర్, చింతాడ రాఘవేంద్ర, రాజశేఖర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

15 నుంచి దసరా ఉత్సవాలు

- ఆలయ ఛైర్మన్ ఈశ్వరరావు



పోస్టర్‌లను విడుదల చేస్తున్న ఆలయ ఛైర్మన్, ఈఓ

పాతపట్నం: ఉత్కలంధ్రుల ఆరాధ్య దైవం పాతపట్నం నీలమణిదుర్గ అమ్మవారి ఆలయంలో దసరా నవరాత్రి ఉత్సవాలు ఈ నెల 15 నుంచి 24వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఛైర్మన్ నూలు ఈశ్వరరావు, ఈఓ టి.వాసుదేవరాలు తెలిపారు. శనివారం అమ్మవారి ఆలయ ఆవరణలో విలేకరులతో మాట్లాడారు. దసరా ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని 15న బాలత్రిపుర సుందరిదేవి, 16న గాయత్రీదేవి, 17న అన్నపూర్ణదేవి, 18న మహాలక్ష్మీదేవి, 19న మహాచండిదేవి, 20న సరస్వతి దేవి, 21న లలిత త్రిపుర సుందరీదేవి, 22న దుర్గాదేవి, 23న మహిషాసురమర్ధిని, 24న రాజరాజేశ్వరిగా అమ్మవారు పూజలు అందుకుంటుందన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు ధర్మప్రచార వారోత్సవాలు నిర్వహిస్తామన్నారు. అనంతరం దసరా నవరాత్రి ఉత్సవాల పోస్టర్‌ను విడుదల చేశారు. ఆలయ ధర్మకర్తలు సవిరిగాన కృష్ణారావు, నేతాజీ, అలయ అర్చకులు రాజేష్, సంతోష్, ఆలయ గుమస్తా సుదర్శనరావు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఈకేవైసీ తప్పనిసరి

ఎల్.ఎన్.పేట: రైతులందరూ తప్పనిసరిగా ఈకైవైసీ చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి పైడి లతశ్రీ అన్నారు. ఈ నెల 9వ తేదీన రైతు భరోసా కేంద్రాలకు వెళ్లి గ్రామ సచివాలయ వ్యవసాయ సహాయకులను సంప్రదించి ఈకేవైసీ నమోదు చేయించుకోవాలన్నారు. రైతులు ఆధార్ కార్డు, సెల్‌ఫోన్ తీసుకుని వెళ్తే ఓటీపీ ప్రక్రియ ద్వారా ఈకేవైసీ నమోదు చేయటం జరుగుతుందన్నారు. గ్రామాల్లో శతశాతం ఈకేవైసీ నమోదు పూర్తిచేయాలని గ్రామ సచివాలయ వ్యవసాయ సహాయకులకు ఏఓ సూచించారు.

సైబర్ మోసాలపై అప్రమత్తం

ఆమదాలవలస రూరల్: సైబర్ మోసాల పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని యూనియన్ బ్యాంక్ సీఎఫ్‌ఎల్ ఫీల్డ్ ఇన్‌చార్జి చిగురుపల్లి వెంకటేష్, రామారావు అన్నారు. మండలంలో చిట్టివలస గ్రామంలో ఆర్థిక అక్షరాస్యతపై శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుటుంబంలో ఉన్న సభ్యులు పొదుపు చేయడం వల్ల భవిష్యత్ అవసరాలకు ఆసరాగా నిలుస్తుందన్నారు. ఏటీఎం కార్డు వినియోగం, డిజిటల్ మోసాల గురించి వివరించారు. ఫిర్యాదుల కోసం 1930, ఇంటిగ్రేటెడ్ అంబుడ్స్‌మన్ టోల్ ఫ్రీ నంబర్ 14448ను వినియోగించుకోవాలన్నారు. సీసీ గురుమూర్తి, సచివాలయం కన్వీనర్ అచ్యుతరావు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

- స్పీకర్ తమ్మినేని సీతారాం



కబడ్డీ పోటీలను ప్రారంభిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

పొందూరు: క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. పొందూరులోని నెహ్రూ పార్క్ వద్ద వినాయక నవరాత్రులు ముగింపు సందర్భంగా నిర్వహించిన వైఎస్సార్ జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. గెలవాలన్న తపనతో ఆడాలన్నారు. క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమన్నారు. జిల్లాలోని నలుమూలల నుంచి 28 జట్లు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా స్పీకర్‌ను నిర్వాహకులు, వైఎస్సార్‌సీపీ నాయకుడు అనకాపల్లి సత్తిబాబు, రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి బండారు జ్ఞాప్రతాప్‌కుమార్, కబడ్డీ యువత తదితరులుసన్మానం చేశారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పప్పల రమేష్‌కుమార్, పీఏసీఎస్ అధ్యక్షుడు కొంచాడ రమణమూర్తి, ఏఎంసీ చైర్మన్ బాడాన సునీల్, నాయకులు కిల్లి నాగేశ్వరరావు, వండాన వెంకటరావు, అనకాపల్లి గోవింద, కంబాపు సూర్యారావు, గారవెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

తూటికాడ కషాయం తయారీపై అవగాహన



తూటికాడ కషాయం తయారీపై అవగాహన కల్పిస్తున్న ప్రకృతి టీమ్

సరుబుజ్జిలి: వరి పంటలో దోమపోటు నివారణకు తూటికాడ కషాయం ఎంతో ప్రయోజనంగా ఉంటుందని ప్రకృతివ్యవసాయ యూనిట్ మాస్టర్ ట్రైనర్ సూర్యనారాయణ, రావివలస సర్పంచ్ వండాన కృష్ణ తెలిపారు. రావివలస గ్రామంలో ప్రకృతి యూనిట్ ఆధ్వర్యంలో తూటికాడ కషాయం తయారీ విధానంపై ప్రజలకు శనివారం అవగాహన కల్పించారు. 10 కిలోల తూటికాడ ఆకులు, 15 లీటర్ల ఆవు మూత్రం పాత్రలో ఉడికించి, ఆకషాయాన్ని పంట పొలాల్లో పిచికారీ చేయాలని సూచించారు. విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ జగదీశ్వరరావు, ప్రకృతి వ్యవసాయ టీమ్ సభ్యులు మన్మథరావు, జగన్, లలిత, చిన్నమ్మి, తిరుపతిరావు, సుమ, శ్రీదేవి, పూర్ణారావు, పవన్ పాల్గొన్నారు.

జగనన్న ఇళ్ల నిర్మాణం వేగవంతం

ఎల్.ఎన్.పేట: జగనన్న కాలనీ ఇళ్ల నిర్మాణం పనులు వేగవంతం చేయాలని గృహనిర్మాణ శాఖ ఏఈ కె.రమేష్ అన్నారు. మండలంలోని దబ్బపాడు, మిరియాపల్లి గ్రామాల్లో జరుగుతున్న జగనన్న కాలనీ ఇళ్ల నిర్మాణ పనులు శనివారం పరిశీలించారు. ఈ నెలాఖరు నాటికి పనులు పూర్తిచేసేందుకు లబ్ధిదారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పనులు పూర్తిచేస్తే వెంటనే బిల్లులు చెల్లించటం జరుగుతుందన్నారు. కాలనీల్లో రోడ్లు, విద్యుత్, తాగునీరు, డ్రైనేజీ సౌకర్యం కల్పించే పనులు చేపట్టడం జరుగుతుందన్నారు.

బాలల హక్కులపై అవగాహన



సరుబుజ్జిలి: మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి మణి



పొందూరు: చట్టాలపై అవగాహన కల్పిస్తున్న జడ్జి జ్యోత్స్న

సరుబుజ్జిలి: బాలల హక్కుల పరిరక్షణకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఆమదాలవలస జూనియర్ సివిల్ జడ్జి ఎస్.మణి అన్నారు. మండలంలోని కొత్తకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో బాలల హక్కులల పరిరక్షణపై శనివారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పసి వయస్సులో పలువురు అన్యాయానికి గురవుతున్న వ్యవహారాలను అరికట్టాలన్నారు. ఆమదాలవలస బార్ అసోసియేషన్ అధ్యక్షురాలు కణితి విజయలక్ష్మి, సార్డ్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ తాడేల రాజారావు, న్యాయవాదులు గోవిందరావు, అన్నంనాయుడు, ప్రసాద్, అచ్చన్నాయుడు, వరహానర్సింహం, త్రినాథరావు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం

పొందూరు: సీనియర్ సిటిజన్స్‌కు రాజ్యాంగం కల్పించిన చట్టాలపై అవగాహన పెంచుకోవాలని జూనియర్ సివిల్ జడ్జి జస్టిస్ బీ.జ్యోత్స్న అన్నారు. మండలంలోని గోరింట గ్రామంలో శనివారం న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్స్‌కు గల హక్కులను, చట్టాలను వివరించారు. వృద్ధాప్యంలో తల్లిదండ్రులకు కుటుంబ సభ్యులు అండగా నిలవాలన్నారు. వరల్డ్ మెంటల్ హెల్త్ డే సందర్భంగా పలు విషయాలపై అవగాహన కల్పించారు. న్యాయవాదులు బ్రహ్మాజీ, అశోక్, రంగారావు పాల్గొన్నారు.